సంపుటి :02 సంచిక :91 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 21, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 33

గరిష్ఠం : 26

## భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా పుష్కరాలు

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానం ఆచరించిన కలెక్టర్



02





## యూత్ కాంగ్రెస్ రక్తదాన శిబిరం

హాజరైన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

04



- 28 మంది మావోయిస్టులు హతం
- మృతుల్లో ఒకరైన నంబాల వరంగల్ కు సుపరిచితులు
- ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివిన కేశవరావు
- పీపుల్స్ వార్ వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు

మరోసారి తుపాకుల మోత.. ఉలిక్కిపడిన మన్యం


భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తలు, ఇరువైపులా డ్రోన్లు, క్షిపణుల దాడులు, భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో కొద్దిరోజులు 'ఆపరేషన్ కగార్'కు బ్రేక్? పడింది. సుమారు నెల రోజుల పాటు తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించిన భద్రతా దళాలు వెనక్కి వెళ్లాయి. దీంతో కొద్దిరోజులు దండకారణ్యంగా స్తబ్దుగా ఉంది. అటవీప్రాంతమంతా నిశబ్ద వాతావరణంలోనే ఉంది. కానీ.. బుధవారం తెల్లవారుజామున ఉన్నట్టుండి మళ్లీ తుపాకుల మోత మోగింది. దండకారణ్యంలో మళ్లీ రక్తపుటేర్లు పారాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ నారాయణ్‌పూర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు 28 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ టాప్ మోస్ట్ అగ్రనేత, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు. ఆయన తలపై రూ.1.5 కోట్ల రివార్డు ఉంది. నంబాల మృతిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా 'ఎక్స్' ద్వారా నిర్ధారించారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

03

## దండకారణ్యం.. రక్తసిక్తం

- టాప్ మోస్ట్ మావోయిస్టు లీడర్, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల హతం
- ధ్రువీకరించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా





# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## వావ్.. అనేలా వరంగల్ రైల్వేస్టేషన్

- స్టేషన్ రూపురేఖలు మార్చిన అమృత్ భారత్ స్టేషన్ పథకం
- అత్యాధునిక హంగులతో అందుబాటులోకి స్టేషన్





03

- బేబీ ఫీడింగ్‌కు ప్రత్యేక గదులు.. అంధుల సౌకర్యార్థం ర్యాంపులు
- ప్రయాణికులకు ఉచితంగా వైఫై సౌకర్యం
- గురువారం వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వరంగల్ రైల్వేస్టేషన్‌ను అత్యాధునిక హంగులతో అప్గ్రేడ్ చేసింది. కాకతీయుల చారిత్రక నేపథ్యం ఉట్టిపడే విధంగా పనులు చేపట్టింది. రైల్వేస్టేషన్ లో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికులు సులువుగా స్టేషన్‌లోకి, బయటకు వెళ్లేందుకు విశాలమైన ద్వారాలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే అంధులు కూడా ఎవరి సహాయం లేకుండా రైల్వేస్టేషన్‌లోకి సులువు వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపుల నిర్మాణం జరిగింది. పేయిడ్ వేయింట్ హాల్ స్, సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదులు, బేబీ ఫీడింగ్ గదులను సైతం ఇక్కడ ఉన్నాయి. అన్నిటికంటే పెద్ద విశేషమేటంటే.. ప్రయాణికులకు రైల్వేస్టేషన్ లో ఉచిత వైఫై సౌకర్యం ఉంటుంది. మొత్తానికి రైల్వేస్టేషన్ ఎయిర్పోర్ట్ ను తలపించే విధంగా ఉంటుంది. రైల్వేస్టేషన్ టనగురువారం ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పారంభించనున్నారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

## సిట్టింగ్ జడ్జిలచే విచారణ జరిపించాలి


- ఎన్ కౌంటర్ మృతులకు విప్లవ జోహార్లు
- న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి సూర్యం

02

## 25న అర్హతా పరీక్ష

- గ్రామ పాలన అధికారుల నియామకం పై జిల్లా కలెక్టర్

03



# కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీలు



అక్షరదర్బార్, వరంగల్: ఖిలావరంగల్ మండలం తిమ్మాపూర్, నక్కలపల్లి రోడ్డులోని పద్మావతి ఇండస్ట్రీ, మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, పర్వతగిరి మండలం కొంకపాక, చౌటపల్లి, జమాల్పూర్ గ్రామాల్లోని పాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్ల నుంచి వచ్చిన ధాన్యాన్ని లారీ ట్రాన్స్ పోర్ట్ ల ద్వారా త్వరగా దిగుమతి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ధాన్యం తడిసిపో కుండా, టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎండబెట్టి తడి ఆరిన ధాన్యాన్ని మిల్లులకు చేర్చేందుకు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవా లని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసీఓ నీరజ, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, మిల్లర్ యజమాన్యం, సంబంధిత పీపీ సెంటర్ నిర్వాహకులు తది తరులు పాల్గొన్నారు.

# ఇరుముడిలో పాల్గొన్న టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్



అక్షర దర్బార్,నర్సంపేట#శ్రీ ఆంజనేయ స్వామి మండల దీక్షలో భాగంగా బుధవారం నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇరుముడి కట్టుకున్న కన్నె స్వామి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, కత్తి స్వామి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కన్నె స్వాములు చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, గడ్డం భీష్మ, స్వాముల మాల విరమణలో పాల్గొన్నారు.







ఎన్ కౌంటర్ లో మృతి చెందిన నంబాల కేశవరావు

# దండకారణ్యం.. రక్తసిక్తం

**టాప్ మోస్ట్ మావోయిస్టు లీడర్, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల హతం**

- ధ్రువీకరించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
- మరోసారి తుపాకుల మోత.. ఉలిక్కిపడిన మన్యం
- 28 మంది మావోయిస్టులు హతం
- మృతుల్లో ఒకరైన నంబాల వరంగల్ కు సుపరిచితులు
- ఆర్ఈసీలో ఇంజనీరింగ్ చదివిన కేశవరావు
- పీపుల్స్ వార్ వ్యవస్థాపకుల్లో ఆయన ఒకరు

భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తలు, ఇరువైపులా డ్రోన్లు, క్షిపణుల దాడులు, భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో కొద్దిరోజులు 'ఆపరేషన్ కగార్'కు బ్రేక్ పడింది. సుమారు నెల రోజుల పాటు తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించిన భద్రతా దళాలు వెనక్కి వెళ్లాయి. దీంతో కొద్దిరోజులు దండకారణ్యంగా స్తబ్దుగా ఉంది. అటవీప్రాంతమం తా నిశ్శబ్ద వాతావరణంలోనే ఉంది. కానీ.. బుధవారం తెల్లవారుజామున ఉన్నట్టుండి మళ్లీ తుపాకుల మోత మోగింది. దండకారణ్యంలో మళ్లీ రక్తపుటేర్లు పారాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ నారాయణ్‌పూర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఇప్పటివరకు 28 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ టాప్ మోస్ట్ అగ్రనేత, పార్టీ సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు. ఆయన తలపై రూ.1.5 కోట్ల రివార్డు ఉంది. నంబాల మృతిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' ద్వారా నిర్ధారించారు.

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి**

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం పరిధిలోని నారాయణ పూర్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకా ల్పులు జరిగాయి. కాల్పుల్లో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 28 మంది మావో యిస్టులు మృతిచెందారు. అంతేగాక.. మరికొంత మంది మావోయిస్టులు గాయాల పాలైనట్లు తెలిసింది. కేశవరావు మృతిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్'ద్వారా గుర్తించారు. మాఢ్ ప్రాంతంలోని అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టు పార్టీ పెద్ద తలల సంచారం ఉందని సమాచారం అందుకున్న ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలోకి భారీగా బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలను మోహరింపజేశారు. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభిం చారు. రెండు వైపులా సుమారు అరగంట పాటు భీకర పోరు జరిగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూ దట్టమైన అటవీప్రాంతానికి పరారయ్యారు. జవాన్లు అనంతరం ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకు న్నారు. ఘటన స్థలంలో 28 మంది మావోయిస్టు మృతదేహాలను గుర్తించినట్లు తెలిసింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లుగా పోలీసువర్గాలు భావిస్తున్నాయి. ఎదురుకాల్పులు జరిగిన స్థలంలో మావోయిస్టులకు చెందిన ఆయుధాలు, మందు గుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకు న్నట్లు తెలిసింది. అయితే.. ఎన్‌కౌంటర్ జరిగిందన్న విషయాన్ని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ ధ్రువీకరించారు. కానీ..ఎంతమంది మావోయిస్టులు మృతిచెందారనే విషయంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు ఎదురుకాల్పుల్లో ఒక పోలీస్ సహాయకుడు కూడా మృతిచెందినట్లు తెలిసింది.

**- పోలీసు సహాయకుడు మృతి..**

ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు సమాచారం. మరోవైపు ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు 31 మంది మావోయిస్టులను హతమార్చిన విషయం తెలిసిందే వీరిలో 16 మంది మహిళా మావోయిస్టులు మృతిచెందారు. తాజా ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు.

**- ఎవరీ నంబాల?**

ఎన్‌కౌంటర్‌లో టాప్ మోస్ట్ మావోయిస్టు పార్టీ లీడర్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతిచెందారు. 2018లో పార్టీ సుప్రీం కమాండర్ గణపతి రాజీనామాతో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల కేశవరావు బాధ్యతలు నిర్వహించారు. నంబాల స్వస్థలం ఏపీలోని శ్రీకాకుళం జిల్లా జయ్యన్నపేట. తొలిరోజుల్లో ఆయన తూర్పుగోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించారు. నాటి పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా నంబాలకు పేరుంది. నంబాల వరంగల్ ఆర్ఈసీలో ఇంజనీరింగ్ చదివాడు. ఎంటెక్ చదువుతూ పీపుల్స్‌వార్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యాడు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా కూడా పనిచేశాడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలు రచించడంలో నంబాల దిట్ట. మందుపాతరల వినియోగంలో నిపుణుడిగా నంబాలకు పేరుంది. 1970 నుంచి మావోయిస్టు కార్యకలాపాల్లో నంబాల చురుకుగా ఉన్నాడు. 2004లో అలిపిరి వద్ద సీఎం చంద్రబాబునాయుడుపై జరిగిన మందుపాతర పేలుడు ఘటన సూత్రధారి. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు ఈయనే సూత్రధారి. ఈయన తలపై రూ.1.50 కోట్ల రివార్డు ఉన్నది.

# సిట్టింగ్ జడ్జిలచే విచారణ జరిపించాలి

- ఎన్ కౌంటర్ మృతులకు విప్లవ జోహార్లు
- న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి సూర్యం

అక్షరదర్బార్, వరంగల్: కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుం దని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పి సూర్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇవాళ ఉదయం నుంచి ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా మృతి చెందారని తెలిపారు, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని, ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలని, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు. అయినా కూడా నరేంద్రమోదీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసిందని ఆరోపించారు. రోజూ ఈ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుందని, అడవి నుంచి ఆదివాసీ లను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపె ట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలి. ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలని, ఈ రోజు బూటకపు ఎన్ కౌంటర్ లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుందని, ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ఖండించాలని కోరారు.

# భక్తి, శ్రద్ధలకు ప్రతీక సరస్వతీ పుష్కరాలు

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానం



అక్షరదర్బార్, కాళేశ్వరం: భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి గోదావ రిలో పుష్కర స్నానం ఆచ రించారు. అనంతరం కాళే శ్వరంలోని ప్రసిద్ధ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. దేవాలయ అధికారులు కలెక్టర్ కుటుంబానికి పూర్ణ సేవలు అందించారు. అనంతరం భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు.

# 25న అర్హత పరీక్ష

### - గ్రామ పాలన అధికారుల నియామకం : కలెక్టర్



అక్షరదర్బార్, జనగామ: గ్రామ పాలనా అధికారుల నియామకంలో భాగంగా ఈ నెల 25వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించి... పరీక్ష నిర్వహణపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఏబీవీ కాలేజ్ లో మే 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రాల వివరాలకు, ఇతర సమాచారం కోసం అధికారిక సీసీఎల్ వెబ్‌సైట్ చూడొచ్చని.. అలాగే.. https://ccla.telangana.gov.in/ వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు హాల్‌టికెట్లు (TG GPO Hall TICKET) డౌన్‌లోడ్ చేసుకువచ్చని కలెక్టర్ తెలిపారు. జీపీవోల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి.. వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా.. జిల్లాలో 97మంది పరీక్ష రాయనున్నారని కలెక్టర్ అన్నారు. ఆయా మండలాల పరిధిలోని అభ్యర్థులు.. పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునేలా తహసీల్దార్ లు సహకరించాలని, వారికి ఏమైన డౌట్స్ ఉంటే నివృత్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రంలో తగు ఏర్పాట్లు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు.





# వావ్.. వరంగల్ రైల్వేస్టేషన్

అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వరంగల్ రైల్వేస్టేషన్‌ను అత్యాధునిక హంగులతో అప్గ్రేడ్ చేసింది. కాకతీయుల చారిత్రక నేపథ్యం ఉట్టిపడే విధంగా పనులు చేపట్టింది. రైల్వేస్టేషన్ లో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికులు సులువుగా స్టేషన్‌లోకి, బయటకు వెళ్లేందుకు విశాలమైన ద్వారాలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే అంధులు కూడా ఎవరి సహాయం లేకుండా రైల్వేస్టేషన్‌లోకి సులువు వచ్చే విధంగా ప్రత్యేక ర్యాంపుల నిర్మాణం జరిగింది. పేయిడ్ వేయింట్ హాల్స్, సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గదులు, బేబీ ఫీడింగ్ గదులను సైతం ఇక్కడ ఉన్నాయి. అన్నిటికంటే పెద్ద విశేషమేటంటే.. ప్రయాణికులకు రైల్వేస్టేషన్ లో ఉచిత వైఫై సౌకర్యం ఉంటుంది. మొత్తానికి రైల్వేస్టేషన్ ఎయిర్పోర్ట్ ను తలపించే విధంగా ఉంటుంది. రైల్వేస్టేషన్ ‌టనగురువారం ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పారంభించనున్నారు.

- స్టేషన్ రూపురేఖలు మార్చిన అమృత్ భారత్ స్టేషన్ పథకం
- అత్యాధునిక హంగులతో అందుబాటులోకి స్టేషన్
- బేబీ ఫీడింగ్‌కు ప్రత్యేక గదులు.. అంధుల సౌకర్యార్థం ర్యాంపులు
- ప్రయాణికులకు ఉచితంగా వైఫై
- గురువారం వర్చువల్ గా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి:

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: వరంగల్ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారిపోయాయి. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) కింద రైల్వేస్టేషన్ను అప్గ్రేడ్ చేసింది. రూ.25.41 కోట్లతో రైల్వేశాఖ మాస్టర్ ప్లాన్ పక్కాగా అమలు చేసింది. ప్రయాణికులకు అత్యాధునిక వసతులతో రైల్వేస్టేషన్ అందుబాటులోకి వచ్చింది. గురువారం ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో రైల్వేస్టేషన్ను ప్రారంభించనున్నారు. రైల్వే స్టేషన్ ముఖద్వారాన్ని ఓరుగల్లు సాంస్కృతిక, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా కాకతీయ కళాతోరణం ఏర్పాటు చేసింది. రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు ఎప్పటికప్పుడు రైల్వే సమాచారం తెలిసే డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేసింది. అత్యాధునిక హంగులతో వెయిటింగ్ హాల్ అందుబాటులోకి వచ్చింది. అబ్బో అనేలా.. కొత్త ఫర్నిచర్ సైతం రైల్వేస్టేషన్కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రయాణికులు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా పార్కింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. పునరుద్ధరణ పనుల్లో భాగంగా ప్రయాణికులు సులువుగా టికెట్లు తీసుకునే విధంగా కౌంటర్లకు రూపకల్పన జరిగింది.

## అత్యాధునిక సౌకర్యాలు..

ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ఆధునాతమైన ఎస్కులేటర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, పైకప్పు, మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయి. రైల్వేస్టేషన్‌లోని నాలుగు ప్లాట్‌పాంలను 9000 ఎస్ఎఫ్‌టీ క్వాలిటీ గ్రానైట్‌తో అందుబాటులోకి తెచ్చారు. చారిత్రక నగరాన్ని ప్రతిబింబించే విధంగా ఏనుగుల విగ్రహాలు, కీర్తితోరణం ఎదురుగా ప్రయాణికులకు కనిపించే విధంగా పురాతన రైలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వరంగల్ రైల్వే స్టేషన్ కాజీపేట- విజయవాడ సెక్షన్ పరిధిలో ఉంటుంది. రైల్వేస్టేషన్ నుంచి రోజుకు సగటున రోజుకు 31 వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. వార్షిక ఆదాయం రూ. 41.09 కోట్లుగా ఉంది. ఫిబ్రవరి 2024లో వరంగల్ స్టేషన్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా ఇటీవల పనులు పూర్తయ్యాయి. రైల్వేస్టేషన్లో ఉచిత వై ఫై సదుపాయం కూడా అందుబాటులోకి రానున్నది. స్టేషన్‌ను నగరంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసే విధంగా రూపకల్పన జరిగింది. మొత్తంగా ఎయిర్‌పోర్టు తరహాలో రైల్వేస్టేషన్ అభివృద్ధి జరిగింది. ఇటీవల మనోహరాబాద్- మహబూబ్‌నగర్, మెదక్- సికింద్రాబాద్ వంటి కొత్త లైన్లు అందుబాటులోకి రాగా, త్వరలో కాజీపేట రైల్వే స్టేషన్ను కూడా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. వరంగల్ రైల్వేస్టేషన్తో పాటు నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం రైల్వేస్టేషన్లను ప్రత్యేక పథకం ద్వారా అప్గ్రేడ్ చేయనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 117 రైల్వే స్టేషన్లను అభివృద్ధి పరుస్తుండగా.. ఒక్క తెలంగాణలోనే 40 స్టేషన్లు ఉండటం విశేషం.







# టీజేఎఫ్ గోడ పత్రిక ఆవిష్కరణ

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి ఈనెల 31తో 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను విజయవంతం చేద్దామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోరుకొప్పుల నరేందర్, వాంకె శ్రీనివాస్. టీఈఎంజేయూ అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. టీజేఎఫ్ రజతోత్సవ సంబరాల గోడపత్రికలను వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, అరుణ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి రాపెల్లి ఉపేందర్, తౌటి కామేశ్వర్, తాటిపల్లి నరేష్, డానియల్, అల్లం రాజేష్ వర్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి ఉమెందర్ గౌడ్, బండి రవి, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు ఎండీ అమీర్, సహాయ కార్యదర్శి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు కృష్ణ. చందు రాజేష్, భూసారపు వెంకటేశ్వర్లు, గిరగాని శ్రీనివాస్, సుధాకర్, వనం భాస్కర్, ఆర్షం సదానందం, రాజు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### మహేశ్వరం పీఎస్ హెచ్ఎం స్వరూప



అక్షర దర్బార్, నర్సంపేట : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి అని మహేశ్వరం పీఎస్ హెచ్ఎం స్వరూప అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం ముగియగా చిన్నారులకు యోగా,డాన్సు,చిత్రలేఖనం,స్పోకెన్ ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న అంశాలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఏపిసి చైర్మన్ జిల్లెల్లభవాని,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : పట్టణంలోని పద్మశాలి గార్డెన్ లో తాబేటి సుజాత- బాబు దంపతుల కుమారుడు తాబేటి వంశీ కృష్ణ- లోకేశ్వరి వివాహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్, సామల ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి రోడ్డుపై కూలిన చెట్టు

అక్షర దర్బార్,తొర్రూరుతొర్రూరు నుండి నర్సంపేటకు వెళ్లే రహదారిలో బుధవారం కురిసిన భారీ వర్షానికి చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై పడిపోయింది. దీంతో అటువైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై పడిపోయిన చెట్టు కొమ్మను తొలగించాలని పలువురు కోరుతున్నారు.




## సైకిల్ పై అయోధ్య చేరుకున్న హనుమాన్ భక్తుడు

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామనికి చెందిన మాలోతు తిరుపతి అయోధ్యకు సైకిల్ యాత్ర చేపట్టి శ్రీరామున్నీ దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దాదాపుగా 700 కిలోమీటర్స్ సైకిల్ తొక్కి అయోధ్య రామ జన్మభూమికి చేరుకున్నానని పేర్కొన్నాడు. సైకిల్ పై అయోధ్య చేరినందుకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ మరియు గ్రామస్తులు అభినందించారు.




www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people



శాయంపేటలో నివాళులర్పిస్తున్న దూదిపాల బుచ్చిరెడ్డి



నర్సంపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న పెండెం రామానంద్


# సాంకేతిక విప్లవానికి ఆధ్యుడు రాజీవ్ గాంధీ

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి
- రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

అక్షర దర్బార్,శాయంపేట : దేశంలో సాంకేతిక విప్లవానికి ఆజ్యం పోసి, కంప్యూటర్ యుగానికి నాంది పలికిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శానం కుమారస్వామి, మారపెల్లి కట్టయ్య, రమేష్, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, రంగుబాబు తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ వ్యాప్తంగా ఘన నివాళి

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో భారత దేశంలో తీసుకువచ్చిన ఐటి విప్లవం వల్లనే నేడు భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి గారు,మాజీ కౌన్సెలర్ యెలకంటి విజయ కుమార్ ,మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలి, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రమేష్ రజనీభారతి, పట్టణ అధ్యక్షురాలు నునే పద్మ తదితరులు పాల్గొన్నారు



చిట్యాలలో

### రాజీవ్ గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం

#### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య

అక్షర దర్బార్, చిట్యాల : భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోంరు, చిట్యాల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ . సీనియర్ నాయకులు సరిగోమ్ముల సదయ్య, చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్, గుర్రపు తిరుపతి, బుర్ర కరుణాకర్ , ఆరేపల్లి నరసింహారాములు, శనిగరపు మొగిలి, గుర్రపు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కానిస్టేబుల్‌ను అభినందించిన సీపీ

అక్షరదర్బార్, హనుమకొండ: జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలో రాణించిన ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా కానిస్టేబుల్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం అభినందించారు.



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జి స్పందన గత నెల పంజాబ్ రాష్ట్రం జలందర్ లో జరిగిన మొదటి ఆల్ ఇండియా పోలీస్ కబడ్డీ క్లస్టర్ 2024 - 25 క్రీడా పోటీల్లో ఫెన్సింగ్ క్రీడలో సినియాన్ ఉమెన్స్ టీం ఫాయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా తనను మర్యాదపూర్వకంగా కలసిన స్పందనను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారాన్ని అందించడం జరుగుతుందని, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సహకాలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి, ఏఆర్ ఏసీపీ అంతయ్య పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రక్తదాన శిబిరం

- హాజరైన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు

అక్షరదర్బార్, హనుమకొండ: తలసేమియా బాధిత చిన్నారుల కోసం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఇండియన్ యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ హనుమకొండ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో హనుమకొండలోని రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలను అభినందిస్తూ వారిని సర్టిఫికెట్లతో గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన సేవా ధృక్పథాన్ని అనుసరిస్తూ యూత్ కాంగ్రెస్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. శిబిరంలో రమాకాంత్ రెడ్డి, అశ్విని రాథోడ్, ఎండీ నేహాల్, పవన్, చైతన్యరెడ్డి, రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం నీళ్లపాలు

- అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న రైతులు

అక్షర దర్బార్,తొర్రూరు : మండల వ్యాప్తంగా బుధవారం కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకునే సమయంలో ఈ అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి ధాన్యం తడిసిందని రైతులు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఏ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

